తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

బుధవారం
30 జూలై 2025

పేజీలు : 08


## కేంద్రీయ విద్యాలయంలో క్రమశిక్షణతో కూడిన విద్య

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి జూలై 29 (జనంసాక్షి) :** కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలల ద్వారా జ్ఞానం, క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయం నూతన భవనాన్ని షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, 13వ పటాలము కమాండెంట్, సమన్వయకర్త శ్రీధర్, తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... కేంద్రీయ విద్యాలయాల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య జరుగుతుందని తెలిపారు. ఏ పాఠశాలలో అయినా ఒక ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులు మాత్రమే చదువుకుంటారని, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలలో వివిధ ప్రాంతాలు, వివిధ భాషలు, వివిధ సంస్కృతల నుండి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికగా విద్య అభ్యసించడం జరుగుతుందని తెలిపారు. మాతృభాషతోపాటు ఆంగ్లం, హిందీ భాషలు విద్యార్థులకు అందించబడతాయని, కేంద్రీయ విద్యాలయాలలో విద్య అభ్యసించిన వారు ఉన్నత విద్య అనంతరం జాబ్ మార్కెట్ లో రాణించేందుకు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకుంటారని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తాము నేర్చుకున్న క్రమశిక్షణతో పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతారని తెలిపారు. ఏకాగ్రతతో కష్టపడే వారు విజయం సాధిస్తారని, తమ జీవితంలో ఎదుర్కొనే హెచ్చుతగ్గులను అధిగమించి ఉన్నత స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కళలు ఇతర ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని, సమాజాన్ని తెలుసుకోవాలని తెలిపారు. సోషల్ స్కిల్స్ తప్పనిసరిగా తెలుసుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, పిల్లలతో ప్రవర్తించే విధానంలో తమ సంస్కారం కనిపిస్తుందని తెలిపారు. సత్ప్రవర్తన, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, పోటీ తత్వానికి పాఠశాల పునాది వంటిదని తెలిపారు. జిల్లాలోని కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యాలయం ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మిగతా 11లో..



## ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి, జూలై 29(జనంసాక్షి) :** ఎరువుల దుకాణాదారులు కృత్తిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ హెచ్చరించారు. మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్‌ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పురుగు మందులు రైతులకు సరిపడ అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతిరోజూ స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ వారికి తెలపాలని, రిజిస్టర్ లు సక్రమంగా పాటించాలని సూచించారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. మిగతా 11లో..




## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం

- స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలి.
- వైద్యాధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి...
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ ప్రతినిధి, జూలై29(జనంసాక్షి): మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం-1994 పై నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డిసిపి రాజమహేంద్ర నాయక్ లు వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి మిగతా 11లో..

## ఉపాధ్యాయుల వల్ల విద్యార్థులు అద్భుతాలు సాధిస్తారు

- కాళేశ్వరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో చోటు
- అభినందించిన కలెక్టర్



**కాళేశ్వరం , జూలై 29 (జనం సాక్షి) :** విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేస్తే చదువులో అద్భుతాలు సాధిస్తారని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం కాళేశ్వరం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతిక శాస్త్రంలో న్యూటన్ సిద్ధాంతాల పై నిర్వహించిన దశావతారం పై నిర్వహించిన 'వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9 వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతికశాస్త్రం లో చేసిన దశావతారం ప్రదర్శన ఆకట్టుకుందని అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం దక్కించుకోవడం చాలా సంతోషమని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. కష్టమైన భౌతికశాస్త్రం లో 10 మంది విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మధ్యలో ఇతర అంశాలతో మిళితంగా సమాధానాలు ఇవ్వడమే కాక, శాస్త్రవేత్తల పేర్లు, చిత్రాలను గుర్తుపెట్టుకొని అద్భుతంగా వివరించిన విధానాన్ని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని, అవకాశాలు కల్పిస్తే వారు తమ మిగతా 11లో..

## సింగరేణిలో సీ ఎండి జన్మదిన వేడుకలు



భూపాలపల్లి, జులై 29 (జనంసాక్షి): సింగరేణి సి ఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జన్మదిన వేడుకలను భూపాలపల్లి సుభాష్ కాలనీలో అమృత వర్షిని, అక్షర స్వచ్ఛంద సంస్థ వృద్ధాశ్రమంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతి థిగా పాల్గొని. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వృద్ధాశ్రమాన్నిలో వేడుకలు చేయడం చాలా సంతోషదాయకమని అన్నారు. మా సీఎండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాక సింగరేణి వ్యాప్తంగా ఈ రోజుతో విజయవంతంగా 20వేల మొక్కలు నాటి మొదటి సివిల్ సర్వీసెస్ అధికా రిగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వ గురు వరల్డ్ రికార్డులో చోటు దక్కిం చుకోవడం చాలా గొప్ప విషయం అని వారు కొనియాడారు, వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరి ఎన్నో జరుపుకోవాలని, సింగరేణి నీ హరిత మార్చారు. అనం తరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.శ్యాంసు ందర్ కేటీకే ఓం టు ప్రాజెక్ట్ ఆఫీసర్, కావూరి మారుతి ఏరియా పర్సనల్ మేనేజర్, ఎస్సీ అసోసియేషన్ నాయకులు, రావు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ , జనగాం రాయ మల్లు వర్కింగ్ ప్రెసిడెంట్, మండల శ్రీనివాస్ దాసరవు సంజీవరావు బ్రాంచ్ కార్యదర్శి, ఎస్టి నాయకులు భూక్య మోహన్ అధ్యక్షులు ,పాల్గొన్నారు.

## కృష్ణవేణి హైస్కూల్‌లో అంతర్జాతీయ పులుల దినోత్సవం



ఖానాపూర్ రూరల్ 29 జులై (జనంసాక్షి): అంతర్జాతీయ పులుల దినోత్సవం ను పురస్కరించుకుని ఖానాపూర్ కృష్ణవేణి హైస్కూల్‌లో అటవీ శాఖ వారు నిర్వహించిన వ్యాసరచన,చిత్రలేఖనం,ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 8వ 9వ 10వ తరగతి నుండి చిత్రలేఖనంలో ,రెండవ, మూడ వ స్థానంలో జి. ఓంకార్ 10వ,కే. హర్ష 9వ,ఏ. సాన్విక 9వ తరగతి విద్యా ర్థులు గెలుపొందారు.అలాగే 6వ,7వ తరగతి లో మొదటి ,రెండవ,మూడవ స్థానంలో ఎస్.సమాన్విత 7వ, డీ. శ్రీ మోక్షిత 6వ,జి. సాయి శశాంక్ 7వ తరగతి గెలుపొందారు.వ్యాసరచన పోటీల్లో 8వ,9వ,10వ తరగతి నుండి బి.స్పష్టిక్,జి.సాయి శ్లోకా,బి.సంస్కృత,మరియు 6వ,7వ తరగతుల నుండి హనియా ఫిరాసల్,బి.సాయి మోక్ష,కార్తీక్ మొదటి మూడు స్థానాలు నిలిచా రు.ఉపన్యాస పోటీల్లో అమేష తమోబ 10వ ,సి హెచ్ తనీష్ 6వ ,మొదటి రెండు స్థానాల్లో నిలిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథి గా ఎఫ్‌డిఓ. శివ కుమార్,ఎఫ్ఆర్ఓకిరణ్ కుమార్ బహుమతులు అందజేశారు.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రమేష్, పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్ అభినందించారు.

## పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లకు ఆర్డర్ కాపీలు అందజేత



భూపాలపల్లి, జులై 29 (జనంసాక్షి): పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లకు ఆర్డర్ కాపీలు అందజేత భూపాలపల్లి ఏరియా సింగరేణి కేటీకే 5 ఇంక్లైన్ గని నందు కొన్ని సంవత్సరాలుగా యాక్టింగ్ చేస్తున్న వారిని గుర్తించి వారి అర్హత కు తగ్గ విధంగా ప్రమోషన్ ఆర్డర్ కాపీలను గని మేనేజర్ చంద్రశేఖర రావు , వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్ , ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి వీరి సమక్షంలో మంగళవారం నాడు ఆర్డర్ కాపీలను కోల్ కట్టర్, సపోర్ట్ మాన్, ట్రామర్, లైన్ మెన్, ఆలా డ్రైవర్, తదితర కేటగిరి ప్రమోషన్ కాపీలను కార్మికులకు అందజేస్తూ ముందు ముందు రోజుల్లో ఉత్పత్తికి వారి వంతు కృషి చేయాలని కోరారు.

# ప్రతీ ఒక్క విద్యార్థి పులుల పట్ల అవగాహన కల్గి ఉండాలి



ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతీ ఒక్క విద్యార్థి పులుల పట్ల అవ గాహన కలిగి ఉండాలని జిల్లాకు చెందిన ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ అన్నా రు. మంగళవారం ప్రపంచ పులుల దినో త్సవం సందర్భంగా తలమడుగు మండ లంలోని ఉమ్రిలో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైల్డ్ లైఫ్ ఫోటో గ్రఫీ పై విద్యార్థులకు కొద్ది సేపు అవ గాహ న కల్పించి అనంతరం పులుల పట్ల ఆవశ్యక త ను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతీ ఒక్క వి ద్యార్థి అడవులు అడవుల్లో నివసించే వన్యప్రాణు లు, పులుల పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విచ్చ లవిడిగా అడవుల నరికివేత కారణంగా, వన్య ప్రాణుల ఆవాసాలు దెబ్బ తినడం కారణంగా ఇంకా వాటి పట్ల సరైన అవగాహన లేని కారణంగా పులులు మృత్యువాత పడుతున్నాయన్నారు. అడవులను పులులను సంర క్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వైల్డ్ లైఫ్ పై అవగాహన కల్పిం చుకుని అడవులను కాపా డేందుకు ప్రతీ ఒక్కరినీ చైతన్యం చేసేందుకు తమ వంతుగా కృషి చెయ్యా లని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

- శాంతినగర్‌లో కొత్తగా ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల జులై 29 (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని శాంతినగర్ గ్రామంలో కొత్తగా ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు . అనంతరం చిన్నారుల కు అక్షరాభ్యాసం చేస్తూ ఉపాధ్యాయుడిగా మారి చిన్నారులకు పలక బలప ములు అందజేసి ఓనమాలు నేర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఒక్కటంటే ఒక్క ఉపా ధ్యాయ పోస్టును కూడా నింప లేదని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొంత కాలంలోనే ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామం లోని పాఠశాలను నెలకొల్పడం ఎంతో ఆనందదాయకంగా ఉందని మరిన్ని రోజులలో సొంత భవనం నిర్మాణంకు కృషి చేస్తానని ప్రతి విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడులలో చేర్పించి బలోపేతానికి కృషి చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజేందర్, ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఎంపీడీవో జయశ్రీ,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీకృష్ణ, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

## పులులను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలి

- ఖానాపూర్ అటవీ శాఖ ఎఫ్‌డిఓ శివ కుమార్



ఖానాపూర్ రూరల్ 29 జులై (జనంసాక్షి): పులులను సంరక్షిస్తే పర్యావరణం దానంతట అదే వృద్ధి చెందుతుందని ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్ అధికారి ఏ. శివకుమార్ అన్నారు. అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం ను పురస్కరి ంచుకొని మంగళవారం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్ర మం లో ఆయన మాట్లాడుతూ అడవిలో వన్యప్రాణుల సమతౌల్యం పులులతోనే సాధ్యమవుతుందన్నారు. పులుల రక్షణకు అటవీ శాఖ నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు పోతుందన్నారు. అనంతరం వ్యాసరచన,ఉపన్యాస,చిత్రలేఖనం పోటీ ల్లో గెలుపొందిన విద్యార్థులు దీక్షిత,కౌశిక,అభినయ, హిమనీ, అన్విక్ష, చారి, నందిని,మహేశ్వరి, శివలకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు రత్నయ్య, సదాశివుడు,నవీన్,ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్‌లు పాల్గొన్నారు.

## నేడు కొత్త రేషన్ కార్డుల పంపిణీ

ఖానాపూర్ జులై 29 (జనంసాక్షి): మండలంలోని సత్తనపల్లి రైతు వేదికలో బుధవారం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తాహసిల్దార్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ లు హాజరవుతున్నట్లు ఆమె వివరించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల నుండి బిజెపిలో చేరిక

- కండువాలు కప్పి ఆహ్వానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



చెన్నారావుపేట, జులై 29 (జనంసాక్షి): మండలంలోని గొల్లభామ తండ, సూర్యాపేట తండాలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు బిజెపి పార్టీలో చేరారు. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ధారావత్ బాలు, కాంగ్రెస్ మాజీ ఉప సర్పంచ్ జాటోత్ మోహన్, ధారావత్ చందులాల్, తుల్స్య, లక్ష్మణ్, బానోతు శ్రీను, భూక్య రవి, అంగోతు ఈర్య, గుగులోతు రవి, కమలాకర్, రామోజీ, అంగోతు సుధాకర్, భూక్య శ్రీనులతో పాటు 35 మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బిజెపి కండువాలను కప్పి ఆహ్వానిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీల పై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యామని గ్రహించి పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో రెండు పార్టీలకు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు, మురహరి విజయ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, దామెరుప్పుల శ్రీను, వీరమళ్ళ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సంఘాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న దాసరి నరసింహారెడ్డి

**నర్సంపేట జూలై 29 (జనంసాక్షి):** పట్టణానికి చెందిన కిరాణం వర్తక సంఘం అధ్యక్షులు దాసరి నరసింహ రెడ్డి వర్తక సంఘాభివృద్ధి కోసం కృషి చేస్తూ ...ఆ సంఘ సభ్యులకు అండగా ఉంటూ ...పలువురు వర్తక వ్యాపారు లచే మన్ననలు పొందుతున్నారు. వర్తక సంఘం కోసం మహేశ్వరం గ్రామము లో కొన్న భూమిని వేరే వ్యక్తి ఆ భూమి యొక్క సర్వే నంబర్ లను మార్చి వేరే వ్యక్తుల కు అమ్మే ఆలోచన చేస్తున్నారని నరసింహ రెడ్డి గుర్తించి, తన తో పాటు పట్టణ వర్తక సంఘబాధ్యులైన రామస్వామి, రాజ్ కుమార్, రమేశ్ లతో కలిసి దాసరి నరసింహ రెడ్డి గ్రీవెన్స్‌లో పిర్యాదు చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి నరసింహ రెడ్డి అంచెలంచెలుగా ఎదిగి నర్సంపేట పట్టణ కిరాణం వర్తక సంఘం అధ్యక్షులుగా గత కొద్ది సంవత్సరాలుగా పని చేస్తూ వ్యాపారస్తులకు అండగా నిలుస్తున్నారు. వర్తక వ్యాపారుల కుటుం బాలకు మంచి చేయాలనే తపనతో 2017 వ సంవత్సరం లో ఆ సంఘం సభ్యుల సహకారం తో మహేశ్వరం ప్రాంతంలో మూడెకరాల భూమిని కొనుగోలు చేసి ,సంఘ సభ్యులకు అందరికీ రిజిస్ట్రేషన్ చేయించినట్లు నరసింహ రెడ్డి పేర్కొన్నారు. నరసింహ రెడ్డి ఆరోగ్యము బాగా లేకున్నా , తమ బాగోగులను ఎప్పటికప్పుడు తెలుసుకునే మనసున్న మహారాజు నరసింహ రెడ్డి అని పలువురు కిరాణా వర్తక సంఘం సభ్యులు పేర్కొంటున్నారు.తమ కుటుంబ సభ్యుల




భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడి భూములు కొనడం ,దానిని కాపాడడం కోసం సంఘం బాధ్యులతో పాటు కృషి చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. పలు సందర్భాలలో పలు పుణ్యక్షేత్రాలను చూపించడం ,భోజ్యా నాయక్ తండలో స్కూల్ పిల్లలకు నోట్ బుక్సలు పెన్నులు పంపిణీ చేశారు. గ్రామస్తులు తెలిపారు వర్తక సంఘ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా నిలుస్తున్న నరసింహా రెడ్డికి పలువురు వర్తక సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## పాప మృతికి స్కూల్ పర్మిషన్ తక్షణమే రద్దు చేయాలి

• **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు**




**కాళేశ్వరం, జూలై 29,(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఒక ప్రైవేట్ స్కూల్ బస్ విద్యార్థులను స్కూలుకు తీసుకువచ్చే క్రమంలో అంబటిపల్లి గ్రామంలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్ కిందపడి శ్రీ హర్షిని అనే మూడు సంవత్సరాల పాప అక్కడికక్కడే మరణించింది. సింగనేని మల్లేష్, భాగ్య దంపతుల కూతురైన శ్రీ హర్షిని తన అన్నయ్యను స్కూల్ బస్సు ఎక్కించడానికి వచ్చి ఆ బస్సు చక్రాల కింద పడి నలిగి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ తక్షణమే అంబటిపల్లి గ్రామానికి వెళ్లి అక్కడ ఊరి వాళ్ళతో మాట్లాడి ఎలా జరిగిందనే విషయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ బస్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా చనిపోయిన మూడేళ్ల పాప కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ స్కూల్ బస్సు లో 20 నుంచి 40 మంది విద్యార్థులు ఎక్కడానికి అవకాశం ఉంది కానీ అందులో ఆ బస్సు కెపాసిటీకి మించి 60 మందిని తీసుకువెళ్లడం ప్రతిరోజు జరుగుతుంది అని అన్నారు. తక్షణమే మండల విద్యాశాఖ అధికారి స్పందించి ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ తరపున ఆయన డిమాండ్ చేశారు.నరేష్, కొల్లూరు అశోక్, దూడపాక రాజు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు

• **మాజీ జడ్పిటిసి ఈసం రమ సురేష్**



**గంగారం జులై 29 (జనంసాక్షి):** గంగారం మండలంలోని చింతగూడెం గ్రామ పంచాయతీలో నాలుగు కుటుంబాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి ఈ సం గ్రామ సురేష్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క సూచనల మేరకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు 5 లక్షల రూపాయల మంజూరు పత్రాలను అందజేశారు గత పది ఏండ్ల పరిపాలనలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలు లేవు కాలయాపన చేసి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అణగా రిన వర్గాల నిరుపేద కుటుంబాలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది ఆనాడైనా ఈనాడైనా గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుంది.. డాక్టర్ అనసూయ సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలసంత, కాటిపాపల కులస్తులకు ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలి



**చిట్యాల జూలై 29 (జనంసాక్షి):** బాల సంత, కాటిపాపల కులస్తులు బేడ బుడగ జంగమని తప్పుగా చెప్పి ఎస్సీ సర్టిఫికెట్ ను తీసుకుంటున్న వాటిని రద్దు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు జేరిపోతుల ఓదెలు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ ఇమాన్ బాబాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బేడ బుడగ జంగం అని ఎస్సీ సర్టిఫికెట్ కోసం వస్తే వారు గతంలో ఏ పాఠశాలలో చదువుకున్నటువంటి అడ్మిషన్ రిజిస్టర్ను ఎంక్వయిరీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల లబ్ధి, రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం వాళ్లు పోటీ చేయడం తయారవుతున్నందున జిల్లా కలెక్టర్తో విచారణజరిపించాలని అన్నారు. గత 15 సంవత్సరాల క్రితం బాలసంత, కాటిపాపల కులస్తులు బీసీ కులానికి చెందినవా రు. వారికి బేడ బుడగ జంగం అని ఎస్సీ కులం సర్టిఫికెట్ ఇవ్వద్దని ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరిగింది .గతంలో ఎలాంటి విచారణ లేకుండా తప్పుగా సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలని, లేనిచో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దూడపాక సాంబయ్య, డీఎస్సీ నాయకులు పుల్ల అశోక్ ,చల్లగరిగ,ముచినిపర్తి గ్రామాల దళిత సంఘాల నాయకులు సోమిరెడ్డి రఘుపతి, దూడపాక దివాకర్, నోముల శివశంకర్ ,సిరిపెల్లి నరేష్, కొల్లూరు అశోక్, దూడపాక రాజు పాల్గొన్నారు.

## సామూహిక మరుగుదొడ్డిని వినియోగంలోకి తేవాలి

• **పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలి**



**మంగపేట జూలై29(జనంసాక్షి):** మల్లూరు లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి నిత్యం వివిధ సుదూర ప్రాంతాల నుండి వచ్చేటువంటి భక్తులకు ఎటువంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా దర్శనమిస్తున్న సామూహిక మరుగు దొడ్డిని గ్రామపంచాయతీ అధికారులు పూర్తి మరమ్మతులు చేసి వెంటనే వినియో గంలోకి తేవాలని గ్రామస్తులు, భక్తులు కోరారు. మండలంలోని మల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో గల హేమాచల లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి వెళ్లే మార్గంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సుమారు 5 లక్షల రూపాయల నిధులతో నిర్మించినటువంటి సామూహిక మరుగుదొడ్డిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో భక్తులకు ఎటువంట లేకుండా నిర్వీర్యంగా దర్శనమిస్తుంది అని వెంటనే భక్తులకు సౌకర్యార్థం కోసం చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

## బీఫార్మసీ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం



**గణపురం, జులై 29(జనసాక్షి):** మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కుమ్మరి క్రాంతి కుమార్ బీఫార్మసీ అకాడమిక్స్ లో గోల్డ్ మెడల్ పొందిన దళిత బిడ్డను అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. సీతారాంపురం గ్రామానికి చెందిన ఎస్సీ దళిత కుటుంబం వ్యవసాయ కూలీలైన అయినాకుమ్మరి స్వరాజ్యం రవిల కుమారుడుకుమ్మరి క్రాంతి కుమార్కుహనుమకొండ లోని సెయింట్ పీటర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కాలేజీలో 27వ గ్రాడ్యుయేట్ బి ఫార్మసీ విద్యార్థి అయిన కుమ్మరి క్రాంతి కుమార్ బి ఫార్మసీ అకాడమిక్స్ లో గోల్డ్ మెడల్ (GPAT) లో ఆల్ ఇండియా AIR(9357) ర్యాంక్ సాధించాడు.భారతరత్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం రాసి ప్రతి ఒక్కరూ చదువుకోవాలని హక్కులు కల్పించి పేదవారైనా దళితులకు చదివే ఆయుధంగా మలుచుకొని గొప్ప గొప్ప చదువులు చదివి తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు కట్ల శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి, పీట్ల రంజిత్, ఎడ్ల సదానందం పాల్గొన్నారు.

## వెదురు బొంగు సాగుకు దరఖాస్తులు ఆహ్వానం

• **మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు**



**మహా ముత్తారం జులై 29 (జనంసాక్షి):** వెదురు బొంగు సాగు చేసుకొనుటకు అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. మంగళవారంమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొత్తగా ఈ సంవత్సరం వెదురు బొంగు సాగుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు ఒక ప్రకటనలోతెలిపారు.ఉపాధి కార్డు లో కనీసం 20 రోజులు పని చేసే ఉండాలి కుటుంబంలో ఒక వ్యక్తికి 15 గుంటల పట్టా లేదా ఆర్వో ఎఫ్ ఆర్ పట్టా కలిగి యుండినచో దరఖాస్తు చేసుకోవచ్చు వారికి 60 మొక్కలు చొప్పున ఉచితంగా ఇవ్వబడును. గుంత లు తీయుట మొక్కలు నాటుట కొరకు ఉపాధిలో ఉచితం. మొక్కలు బ్రతికున్నం దుకు రెండు సంవత్సరంలు సంరక్షణ కింద కూలి చెల్లించబడును ల కావున దరఖాస్తు తో పాటు రైతాంగికార పత్రము, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ , ఉపాధి కార్డు జిరాక్స్ ఆధార్ జిరాక్స్ ,బ్యాంక్ ఎకౌంటు జిరాక్స్, గ్రామపంచాయతీ తీర్మాలను సమర్పించవలెను పూర్తి వివరాలకు మీ గ్రామపంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో పలువురు వర్తక సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.సంప్రదించగలరని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటన కోరారు.

## ఘనంగా వన మహోత్సవం



**చెన్నారావుపేట, జూలై 29 (జనంసాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని నాయక్ పోడు కాలని ప్రాథమిక పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొమ్మెర సతీష్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను మనం కాపాడితే చెట్లు మనల్ని మన భావితరాలను కాపాడుతాయన్నారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతిఒక్కరు చెట్లను నాటడమే కాకుండా వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులచే నాటిన మొక్కలను కాపాడడానికి వాటికి పిల్లలకు ఇష్టమైన పేర్లు పెట్టించి ఎవరి చెట్టును వాళ్ళే కాపాడుకునేవిధంగా విద్యార్థు లకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జాటోత్ పద్మ, అమ్మ ఆధర్యపాఠశాల పూర్వ చైర్మన్ ఇండ్ల సమ్మయ్య, పాఠశాల సిసిహెచ్ వెంకటమ్మ, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు లబ్ధి దారులకు రేషన్ కార్డుల పంపిణీ

**ఖానాపూర్ రూరల్ 29 జులై (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా బుధవారం సత్తన పల్లి రైతు వేదికలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్,నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వ హించబడుతుందిఖానాపూర్ తహసీల్దార్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.

## నిలువ నీటిని తొలగించాలి

• ప్రత్యేకాధికారి జీవరత్నం



**ఖానాపూర్ జూలై 29 (జనంసాక్షి):** నివాస గృహాల పరిసరాలలో ఉన్న నిలు వ నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం సూచించారు. మంగళవారం మండలంలోని దిలావర్ పూర్ గ్రామపం చాయతీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విధులలో డ్రైడే నిర్వహించారు. అనంతరం ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. రోలు, పాత టైర్లు, కొబ్బరి బొండం ముక్కలు, కూలర్లు, తదితరాలలో నిలు వ నీటిని ఉంచినట్లయితే దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల బారినపడే అవ కాశాలు ఉంటాయన్నారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమైనదని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వేడి చేసి చల్లార్చిన నీటిని సేవించాలని ఆరోగ్యకరమైన భోజనాన్ని భుజించాలని ఆయన ప్రజల కు సూచించారు. ప్రత్యేక అధికారి వెంట ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాక ర్ రావుతో పాటు సిబ్బంది ఉన్నారు.

## విప్లవ నాయకురాలు రాజనర్సక్కకు ఘన నివాళులు



**రామకృష్ణాపూర్, జులై 29 (జనంసాక్షి):** పట్టణ సిపిఐ మాజీ ఎంపీటీసీ కంది రాజనర్సక్క అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడంతో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా, పట్టణ నాయకులు రాజనర్సక్క నివాసంలో ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలపై ఆమె భర్త కంది రాజరత్నంతో కలిసి సింగరేణిలో మహిళా లోకంలో విప్లవాత్మక జ్వాలలు లేపి, మహిళలను చైతన్య పరచడంలో కీలక పాత్ర పో షించిందన్నారు. నేడు ఆమె మరణం పార్టీకి తీరని లోటని అవేదన వ్యక్తం చేశారు నాయకులు. పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నాయకులతో పా టు, ఏఐఎఫ్టియు, ఎస్జీఎల్బికెఎస్, ఆర్సిఎస్, పిఓడబ్ల్యు, పిడిఎస్‌యు మహిళా నాయకురాలు నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు
## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

• ఎడిపెల్లి నరేందర్



**నిర్మల్ రూరల్, జులై 29, (జనం సాక్షి):** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటలని మాజీ కౌన్సిలర్ ఎడిపెల్లి నరేందర్ పిలుపి నిచ్చారు. మంగళవారం స్థాని క బెస్తవాడ్లలో మొక్కలు పంపిణి చేశారు. ఈసందర్భంగా.అయన మాట్లాడుతూ నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ తమ విధిగా పరిరక్షించాలని కోరారు.కాలుష్యంతో పర్యావరణకు ముప్పు ఏర్పడు తుందని, రాబోయే రోజుల్లో ఆక్సిజన్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితిఏర్ప డుతుందని, అందుకే ప్రతీ ఒక్కరు ఇంటి ముందర మొక్కలు నాటలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో శివాలయం ఛైర్మన్ అశోక్, అంగన్వాడీ టీచర్ భూలక్ష్మి, ఆశా వర్కర్ సరస్వతి, ఆర్పీ అంక ప్రమీల , కాలనీవాసులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ప్రమోషన్లు పారదర్శకంగా ఇస్తాం

• ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి



**భూపాలపల్లి, జూలై 29 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియాలో 2024-25 సంవత్సరానికిగాను 308 సర్వీస్ లింకుడు ప్రమోషన్లు, 59 క్యాడర్ స్కీమ్ ప్రమోషన్లు, 226 టైమ్ రేటెడ్ ప్రమోషన్లు పూర్తి పారదర్శకంగా ఇవ్వడం జరిగింది. అలాగే కెటికే 1 ఇంక్లైన్ నందు ఒకటి , కెటికే 6 ఇంక్లైన్ నందు ఒకటి టెండాల్ సూపర్వైసర్ పోస్టుల భర్తీ కు గాను తేదీ 13.11.2024 న ఇచ్చిన సర్క్యులర్ నందు సీనియారిటీ-కమ్-మెరిట్ ప్రాతిపదికన ఎసెస్మెంట్ రిపోర్ట్ కు 15 మార్కులు ప్రాక్టికల్ టెస్ట్ కు 85 మార్కులు ప్రాతిపదికన ప్రమోషన్ ఇవ్వబడునని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఇదేవిషయాన్ని సదరు అర్హతగల ఉద్యోగులకు ఇచ్చిన కాల్ లెటర్ నందు స్పష్టంగా తెలియజేయడం జరిగింది. సింగరేణి లో గల కొన్ని వృత్తులకు వ్రాతపరీక్ష, కొన్ని వృత్తులకు యాక్టింగ్ ప్రాతిపదికన, కొన్ని వృత్తులకు సీనియారిటీ-కమ్-మెరిట్ ప్రాతిపదికన ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతుంది. ఆదేవిదంగా గత సంవత్సరాల మాదిరి టెండాల్ సూపర్వైసర్ పోస్టుకు గాను సీనియారిటీ-కమ్-మెరిట్ ప్రాతిపదికన ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. కెటికే 1 ఇంక్లైన్ కెటికే 6 ఇంక్లైన్ నందు ఒకే ఒక పోస్టుకల టెండాల్ సూపర్వైజర్ పోస్టుకు ఇద్దరు చొప్పున మాత్రమే అసెస్మెంట్ , ప్రాక్టికల్ పరీక్షలకు అర్హత కలిగి ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరవడం జరిగింది. అందులో హాజరైన ఉద్యోగులకు ఎంపికైన ఉద్యోగి గురించి అదే రోజు తెలియజేయడం జరిగింది. కాగా దినపత్రిక లో వచ్చిన వార్త లో యాక్టింగ్ ప్రాతిపదికన కాక ఇంటర్వ్యూ నిర్వహించి ప్రమోషన్లు ఇచ్చారు అని నిరాధార వార్త ప్రచురించారు. కానీ అది ఇంటర్వ్యూ కాదు. యాక్టింగ్ ప్రాతిపదిక కాదు. సర్క్యులర్ లో తెలిపిన విధంగా ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. మరియు అర్హత లేని కార్మికులకు ప్రమోషన్లు ఇచ్చాం ాని కొంతమంది కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ట్లుగా తెలిపారు. సదరు ఉద్యోగులకు ఏవైనా సందే హాలుంటే గని అధికారులను లేదా ఏరియా అధికారులను సంప్రదించి సందే హ నివృత్తి చేసుకోవాలని అంతేకాని వార్తా పత్రికల్లో కంపెనీకి సంబంధించిన వ్యవహారాన్ని నిరాధారంగా తప్పుడు సమాచారాన్ని తెలిపినందుకు సదరు ఉద్యోగులపై కంపెనీ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం తగిన చర్యలు తీసుకోబ డును. అంతేకాక సదరు పత్రికా విలేఖరులు కంపెనీకి సంబంధించిన వార్తలు ప్రచురించేముందు ఏరియా అధికార ప్రతినిధి ని సంప్రదించి వివరణ తీసు కోవాలిసిందిగా సూచించడమైనది .లేని యెడల నిరాధారా, తప్పుడు సమా చారాన్ని ఇచ్చిన వారికి ప్రచురించినందుకుగాను తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు.

# పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

• ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, జులై 29 (జనంసాక్షి):** ప్రజల సహకార తోనే పరకాల పట్టణ అభివృద్ధి సాధ్యమవుతు ందని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నా రు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణం నందు ఒక జె సి బి,6 స్వచ ఆటోలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గారు, అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యు లు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను అధికారులతో కలిసి సందర్శి ంచారు.అనంతరం మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల సందర్శన స్టాల్ ను పరిశీలిం చారు.అంతకముందు వన మహోత్స వంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలను నాటా రు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బందికి బట్ట లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందా ల్సిన పరకాల గత పాలకుల వైఖరి వల్ల నిరాధా రణకు గురైంది అని అన్నారు.పరకాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నానన్నారు.పరకాలలో స్కిల్ డెవలప్మెం ట్ ఏర్పాటు చేయబోతు న్నామని, త్వరలో సెట్విన్ రాబోతుందని అన్నారు.టియుఎఫ్ఐడిసి నిధులతో డిపిఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వర లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే నలభై కోట్లతో డ్రైనేజీ, దాదాపు 11 కోట్లతో రోడ్ల అభివృద్ధి చేస్తు న్నామన్నారు. ప్రజల సహకారంతోనే పట్టణ అభి వృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు పరిశుభ్రత పాటి ంచి పారిశుద్ధ్యంను పరిష్కరించడంలో భాగస్వా ములు కావాలన్నారు. పరకాలకు పూర్వ వైభవం తీ సుకురావడంలో ప్రజలు సహకరించాలని అన్నా రు.గత పాలకుల మోసపూరిత మాటలతో పరకాల పట్టణం వెనుకబడిందన్నారు.మహిళలను కోటీ



శ్వరులు చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్ర భుత్వం కృషి చేస్తుంది.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధా న్యత ఇస్తుం దన్నారు.ఇందులో భాగంగానే మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫ రా, రైతు భరోసా, 2 లక్షల రూపా యల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికా సం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

## తాగునీటి కోసం అల్లాడుతున్నాం

• ఎంపీడీవో కార్యాలయం ఎదుట దుబ్బతండా గిరిజనుల ధర్నా




**పాలకుర్తి, జూలై 29 (జనంసాక్షి):** ప్రభుత్వ బావి ప్రక్కన ప్రైవేటు వ్యక్తి బోరు వేయడంతో బావి ఎండిపోయిందని దీంతో తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని దుబ్బతండా గిరిజనులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా తండాకు చెందిన గుగులోతు వాసునాయక్, మాజీ ఉపసర్పంచ దేవా నాయక్, లక్ష్మతి, నర్సి ంహ మాట్లాడుతూ గత పదిహేను రోజుల నుంచి తాగునీటికి ఇబ్బంది పడు తున్నామని ఈ విషయాన్ని అధికారులకు తెలిపినప్పటికి పట్టించుకోలేదని అన్నారు. మిషన్ భగీరథ నీరు కూడా మూడు రోజులకోసారి సరఫరా అవు తుందని అన్నారు. అధికారులు ప్రభుత్వ బావి పక్కన వేసిన బోరును వెంటనే సీజ్ చేయాలని కోరారు. వెంటనే ఎంపీడీవో రవీందర్ స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.ఈ కార్యక్ర మంలో లక్ష్య జుమ్మిలాల్, దేవేందర్, తదితరులు ఉన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

• నాగదేవుని పుట్ట వద్ద దీపాలు వెలిగించిన మహిళలు



గణపురం, జులై 29(జనంసాక్షి): కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళలో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించు కొని నాగదేవుని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల య అర్చకులు జూలపల్లి నాగరాజు నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభి షేకం నిర్వహించారు. అనంతరం మహిళలు పుట్టలో పాలు పోసి నాగదే వుని ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించారు. తమ కుటుంబాలు చల్లగా ఉం దాలని నాగేంద్ర స్వామిని వేడుకున్నారు.

## మందకృష్ణ మాదిగను సన్మానించిన
### గంట ఉపేందర్ యాదవ్



**స్టేషన్ ఘన్పూర్, జూలై 29 (జనంసాక్షి) :** ఆగస్టు 13న హైదరాబాద్‌లో జరు గబోయే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన విజయవంతం చేయాలనీ జనగాంజిల్లా సన్నాహక సదస్సుకు విచ్చేసి న ముఖ్య అతిథి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ని బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆధ్వ ర్యంలో బిజెపి చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి చిల్పూ ర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ మంగళవారం మంద కృష్ణ మాదిగను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# వెనుకబడిన పద్మశాలి కులస్తుల ఆదుకుంటాం

**నర్సంపేట జూలై 29 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వరంగల్ జిల్లా అఖిలభారత్ పద్మశాలి అధ్యక్షుడు ఆడెపు రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన పద్మశాలి కులస్తులను ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు ఒక ప్రకటన తెలిపారు అనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు నర్సంపేట పట్టణ కమిటీని నూతనంగా నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షులు గా  గాజుల సాంబయ్య. ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ , మరియు మండల కమిటీ ఇన్చార్జ్ లుగా గుళ్ళపల్లి సుధాకర్ బలభద్ర రవీందర్, దిడ్డి గణేష్, రాంపెల్లి లింగమూర్తి, బూరచంద్రరావు. ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్ . వరంగల్ జిల్లా మాజీ కార్పొరేటర్ సంగెపు శ్రీనివాస్. తెలిపారు ఈ నియామ కాన్ని ఉద్దేశిస్తూ నూతనంగా ఎన్నికైనటువంటి గాజుల సాంబయ్య  మాట్లాడు తూ మా మీద నమ్మకంతో మాకు కేటాయించిన పదవులకు న్యాయం చేకూరుస్తామని కులాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని నూతనంగా సభ్యత్వ నమోదు పది రూపాయలతో స్వీకరించిన వారికి 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పిస్తామని ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకుం టామని పద్మశాలి కుల



వైభవాన్ని చాటి చెబుతామని అన్నారు పట్టణ పద్మశాలీలు, ప్రతి ఒక్కరూ అఖిలభారత పద్మశాలి సంఘం యొక్క సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరడం జరిగింది.తెలిపారు కార్యక్రమంలో బాసాని సుదర్శన్, కూచన లింగయ్య, తుమ్మ ఏకాంబరం, పెండం భాస్కర్, ఆడెపు చంద్రశేఖర్, ఆడెపు రాజయ్య, కొండ్లె క్రాంతి. కుమార్, సమ్మయ్య, బంక పరమేష్, సామల సత్యం, కొబ్బరికాయల సాంబయ్య.  పాల్గొన్నారు.

# అటవీశాఖ చెక్ పోస్టులకు ఫాస్ట్ ట్యాగ్ సౌకర్యం

- వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు కలిగిన వాహనలకు మినహాయింపు
- వ్యక్తి గత వాహనలకు మినహాయింపు
- ఎఫ్ డివో రమేష్
- రెంజ్ అధికారి అబ్దుల్ రెహమన్

**ములుగు ప్రతినిధి,జులై 29(జనంసాక్షి):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతంలోకి వాహనాలు ప్రవేశించే ప్రక్రియను సులభతరం చేయడానికి అటవీ శాఖ అధికారులు ఫారెస్ట్ ఎంట్రీ పాయింట్ల వద్ద ఫాస్ట్ ట్యాగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఎఫ్ డివో రమేష్, రెంజర్ అబ్దుల్ రెహమాన్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఫారెస్ట్ ఎంట్రీ పాయింట్ల వద్ద ఫాస్ట్ ట్యాగ్ ఆధారిత సేవలు ప్రారంభించడం వల్ల వాహనల సుధీర్ఘ క్యూలైన్లు, జాప్యాలను నివారించ వచ్చని,  ఏటూరునాగారం జాతీయ రహదారి, ఆటవీ రిజర్వ్‌లో ఏర్పాటు చేసిన అటవీశాఖ చెక్ పోస్టులు ఇప్పుడు ఫాస్ట్ ట్యాగ్ సదుపాయం కలిగి ఉన్నాయని అధికారులు తెలిపారు. ములుగు నుండి అటవీశాఖ చెక్‌పోస్ట్ 163 జాతీయ ప్రధాన రహదారిపై వెళ్లే  వాహానాలకు చార్జీలలో ఎలాంటి మార్పులు లేవని తెలిపారు. గోవిందరావుపేట, తాడ్వాయి మండల పరిధిలో



ఉన్న  వ్యక్తిగత  వాహనదారులు తమ వివరాలు ఆటవీ క్షేత్ర అధికారి కార్యలయంలో సమర్పించాలని రెంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ తెలిపారు.అటవీ శాఖ చెక్‌పోస్ట్‌లలో నేషనల్ హైవే  మాదిరిగా ఫాస్ట్ ట్యాగ్ సేవలను అనుసంధానం చేయడం వల్ల రద్దీగా ఉండే చెక్‌పోస్టుల వద్ద టోల్ రుసుము గురించి చాలా సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడేదని, ఫాస్ట్ ట్యాగ్ సేవలను అనుసంధానం చేయడంతో క్షణాలలో పనులు జరుగుతున్నాయని, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులు

- 59వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో శానిటేషన్ పరిశీలనలు
- వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అవగాహన ర్యాలీ






**వరంగల్ ఎంజీఎం, జూలై 29(జనంసాక్షి):** ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులను వినియోగించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగం గా హన్మకొండ పరిధి 59 వ డివిజన్ లో మంగళ వారం నిర్వహించిన శానిటేషన్ కార్యక్రమంలో భాగం గా నిర్వహించిన ర్యాలీ లో కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ 59వ డివిజన్ లో గల ఎక్సైజ్ కాలనీ రైతు బజార్ మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్దాలని వర్నరెబుల్ పాయింట్ల లో చెత్త కనిపిస్తే జవాన్లకు పెనాల్టీ లు తప్పవని హెచ్చరించారు. హార్టికల్చర్ విభాగానికి సంబంధించి రాజీవ్ కాలనీ పార్క్, కనకదుర్గ కాలనీ పార్కులను కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి అధికారులకు సూచనలు చేస్తూ పార్కులను సిబ్బంది సక్రమం గా నిర్వహించాలని, సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు క్షేత్రస్థాయిలో ఎవరైనా సానిటేషన్ ఉల్లంఘనలకు పాల్పడితే పెనాల్టీలు విధించాలని, ఎక్సైజ్ కాలనీ మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్ది ఈ ప్రాంతంలో బయో డిగ్రేబుల్ ఉత్పతులకు అమ్మకానికి సంబంధించిన అవుట్ లెట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి వంద శాతం. చెత్త సేకరణ చేయాలని ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులను వినియోగించేలా చూడాలని తెలిపారు. డివిజన్ లో చెత్త లేకుండా ఎప్పటికపుడు తొలగించేలా ప్రణాళిక బద్దంగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. వంద శాతం పారిశుధ్య సిబ్బంది విధులకు హాజరు అయ్యేలా చూడాలని, యాజమాన్యాలు నిర్మాణ సంబంధ వ్యర్థాలు తొలగించకుంటే జరిమానా విధించాలని, జరిమానాలు విధించనీ జవాన్ల పైన చర్యలు తప్పవని అన్నారు. హార్టికల్చర్ విభాగానికి సంబంధించి పార్కులను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని స్థానికుల ఫిర్యాదు మేరకు డివిజన్ లో ఉన్న మూడు ఖాళీ స్థలాలను పరిశీలించి వాటికి ఫెన్సింగ్‌ల ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత, మహేందర్, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, హెచ్‌ఓ రమేష్, డిఈ సారంగం పాల్గొన్నారు.

# నేడే ఆలయ దుకాణాల బహిరంగ వేలం

**కాళేశ్వరం , జూలై 29 ( జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ఆలయ దుకాణాల కు బుధవారం టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నారు. ఇంతకుముందు ఏడాదికి ఒకసారి నిర్వహించే ఈ వేలం పాట ప్రస్తుతం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెండు సంవత్సరాల కోసం నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 11 దుకాణాలకు ఈ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అందులో బొమ్మలు గాజులు విక్రయించుకునే దుకాణాలు రెండు, కొబ్బరికాయలు పూజా సామాగ్రి విక్రయించే దుకాణం ఒకటి, చెప్పులు లగేజ్ భద్రపరచుకుని దుకాణం ఒకటి, స్వీట్ హౌస్, పూల విక్రయించుకునే దుకాణం, కొబ్బరి మొక్కలు పోగు చేయుట, శేష వస్త్రములు అమ్మవార్ల చీరలు పోగు చేయుట, సులబ్ కాంప్లెక్స్ నడుపుకోవడం, చరిత్ర పుస్తకాలు ఫోటోలు అమ్మడం, ఆలయంలో భక్తులకు ఫోటోలు తీయడం తదితర వాటి కోసం ఈ వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు హోటళ్లు, బేకరీ కి మరోసారి రెండు రోజులు నిర్వహిస్తామని వారు తెలిపారు. మిగతా వివరములకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ ప్లీడర్ బొట్ల సుధాకర్‌కి ఘన సన్మానం



**రేగొండ జూలై 29 (జనంసాక్షి):** స్వయం కృషితో న్యాయ విద్యను అభ్యసించి భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ ప్లీడరుగా నియామకమైన బోట్ల సుధాకర్ ను మంగళవారం ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. పిఎసి ఎస్ చైర్మన్ విజ్జన్ రావు మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి న్యాయవాదిగా అంకుటిత దీక్షతో సేవలందించే ప్రభుత్వ ప్లీడర్ స్థాయికి చేరుకోవడం ఆదర్శనీయంఅన్నారు. ఈ కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెం ఉమేశ్ గౌడ్, కాంగ్రెస్ రేగొండ టౌన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నాయకులు మైస భిక్షపతి, ముద్దమల్ల రఘు, మేకల భిక్షపతి, ఐలి శ్రీధర్ గౌడ్, గండి తిరుపతి, ఎండీ తాజొద్దీన్, కటకం సంపత్ ,  పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారికి పంచామృత అభిషేకం



**స్టేషన్ ఘన్పూర్, జూలై 29 (జనంసాక్షి):** మండలంలోని తాటికొండ గ్రామంలో గల కనక దుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం పుర స్కరించుకొని మంగళవారం రోజున ఆలయ కమి టీ ఆధ్వర్యంలో పంచా మృత అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు అర్చ కుడు జీడికంటి వరుణాచా ర్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో అమ్మవారికి పంచామృత అభిషేకం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ,మొక్కులు చెల్లించుకు ని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, పండుగ రాజేశ్వర్, పండుగ కనకయ్య, పండుగ రవి, పండుగ ఉప్పలయ్య, ఎడమ నాగరాజు, అక్కెనపల్లి రాములు,పండుగ సాంబరాజు,పోలు వికాస్,రాజ శేఖర్, నారబోయిన గోపాల్, పండుగ రాజేందర్, పండుగ నరసింహులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యోగ విరమణ



**నర్సంపేట జూలై 29 (జనంసాక్షి):** ఖానాపురం మండలంలోని కొత్తూరు. గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ గెజిటెడ్ హెడ్మాస్టర్ పనిచేస్తున్న మాదాసి చంద్రమౌళి సోమవారం పదవీ విరమణ చేసినట్లు ఆయన అల్లుడు ఈదుల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపాడు ఆయన మాట్లాడుతూ  గత 39 సంవత్సరాలు. ఉపాధ్యాయుడిగా పనిచేసే. గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పనిచేశాడని ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దున మహానుభావుడని ఆయన అన్నారు  నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ అల్లుడు కూతురు ఈదుల అరుణ, కృష్ణ మనుమండ్లు గగన్ ,చెర్విక్.ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



**చెన్నారావుపేట, జూలై 29 (జనంసాక్షి):** నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వరాలయంలో నాగదేవత విగ్రహం వద్ద ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాగదేవతకు పాల, జలాభిషేకాలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది విజయ గోపాల్ రెడ్డి, బోనగాల శ్రీలత, కొండపర్తి దివ్య జ్యోతి, జీవిత, రజిత , మరాటి రాజు, ఆలయ అర్చకులు సాయి శాస్త్రి, పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల రుణమాఫీ కోసం సమావేశం

- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, జూలై 29 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాలో చేనేత కార్మికుల రుణమాఫీ కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హత కలిగిన 140 మంది చేనేత కార్మికుల రుణమాఫీకి సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి, రాష్ట్ర కమిటీకి సిఫారసు చేసినట్లు తెలిపారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. రుణమాఫీ ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భారం తగ్గి, వారి జీవనోపాధులు మెరుగుపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ ఏడీ శ్రీకాంత్ రెడ్డి, వరంగల్ సీఈఓ వజీర్ సుల్తాన్, ఎల్డిఎం తిరుపతి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, చేనేత శాఖ డిడి జయరాజ్, డిసిఎవో శైలజ, విచారణ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

- ప్రిన్సిపాల్ జయలక్ష్మి

**చెన్నారావుపేట, జులై 29 (జనంసాక్షి):** సాంఘిక సంక్షేమ దుగ్గొండి గురుకుల బాలికల కళాశాల చెన్నారావుపేటలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయలక్ష్మి మంగళవారం తెలిపారు. ఎంపీసీలో 16 ఇందులో ఎస్సీ 8, బీసీ 3, ఎస్టీ 2, ఓసి 2, మైనార్టీ 1, బైపిసి లో 21 ఇందులో ఎస్సీ 12, బీసీ 4, ఎస్టీ 2, ఓసి 2, మైనార్టీ 1 చొప్పున ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈనెల 31వ తేదీ రోజున స్పాట్ అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నన్ సిస్టర్స్ అరెస్ట్‌ను ఖండించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, జూలై 29 (జనంసాక్షి) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఇద్దరు కాథలిక్ నన్ సిస్టర్స్ వందన ఫ్రాన్సిస్,ప్రీతి మేరీలను మతవిశ్వాసం పేరుతో లక్ష్యంగా చేసుకొని అరెస్ట్ చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్రం గా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నన్ సిస్టర్స్ దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో ప్రజలకు సేవలందిం చేందుకు కృషిచేస్తార ని వారు మతాల పేరుతో చిచ్చు పెట్టే వారు కాదని, సేవ ధర్మమే వారి లక్ష్యమ నివారిని అరెస్ట్ చేయడం అత్యంత అన్యాయ మైందని, మత స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని అన్నారు. బాధిత నన్‌ల ను వెంటనే విడు దల చేయాలని,ఈ అరెస్ట్‌ల వెనుకఉన్న కుట్రను వెలికి తీయాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో అన్నిమతాల కు సమాన గౌరవం ఉండాలని, రాజ్యాం గ విలువలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డాక్టర్ రాజయ్య పిలుపునిచ్చారు.

## ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డి కి సన్మానం

**పరకాల, జులై 29 (జనంసాక్షి):** ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీల జిల్లా ఫోరం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలక మండలి సభ్యులు చైర్మన్ రాజు రెడ్డి ని ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న) డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, భోగం కమల, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, గాదే విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పెండ్యాల బాల్ రెడ్డికి ఏఎస్ఐగా పదోన్నతి

- సిరిసిల్లలో త్వరలో బాధ్యతల స్వీకరణ
- పోలీసు శాఖలో మూడున్నర దశాబ్దాల సేవ



**భీమదేవరపల్లి:జూలై 29 (జనంసాక్షి) :** పోలీసు శాఖలో సేవలందిస్తున్న సీనియర్ పోలీస్ అధికారి పెండ్యాల బాల్ రెడ్డి అసిస్టెంట్ సబ్ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా పదోన్నతి పొందారు. ఆయన త్వరలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏఎస్ఐగా విధుల్లో చేరనున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్, ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌ల అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బాల్ రెడ్డి 1989లో పోలీస్ ట్రైనింగ్ పూర్తిచేసి, 1990లో కరీంనగర్ జిల్లా మానకొండూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధుల్లోకి ప్రవేశించారు. విధేయత,ములుకనూరు లో క్రమశిక్షణ, ప్రజాపాలన పట్ల నిబద్ధతతో పనిచేసిన ఆయన 2014లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. 2015లో 317 జీవో కింద ముల్కనూర్ నుంచి హుజురాబాద్‌కు బదిలీ అయ్యారు. 2025లో ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా సేవలందించారు. మూడున్నర దశాబ్దాల కాలంగా ఆయన రాష్ట్ర పోలీసు విభాగానికి విశేష సేవలందించడమే కాక, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతిష్టాత్మక పాత్ర వహించారు. ప్రజలతో మమకారంగా మెలగడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా ఆయన మంచి గుర్తింపు పొందారు. ఏఎస్ఐగా పదోన్నతి పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా హుజురాబాద్ సీఐ,ఎస్సైలు, ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. స్థానిక ప్రజలు కూడా బాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. బాల్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ పదోన్నతిని నా జీవితంలో ఒక గొప్ప మలుపుగా భావిస్తున్నాను. ఇది నాకు మరింత బాధ్యతను ఇస్తోంది. ప్రజల సేవే నా ధ్యేయంగా కొనసాగిస్తాను అన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి, జూలై 29, (జనంసాక్షి):** ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైనికుని వలె పనిచేయాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తున్నారన్నారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ఇంటింటికి చేరవేసే విధంగా కృషి చేయాలన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేసే దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పట్టు పురుగుల పెంపకంను పరిశీలించిన జిల్లా అధికారులు





**సారంగాపూర్, జులై29 (జనంసాక్షి):** మండలంలో తాంద్ర గ్రామంలో పట్టు పురు గుల పెంపకం చేస్తున్న రైతు రాజేశ్వర్ వ్యవసాయ పొలాన్ని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీ బి.వి. రమణ మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన, పట్టు పురుగుల పెంపకం కోసం అవసరమైన వాతావరణ పరిస్థితులు, ఆకు నాణ్యత గురించి వివరంగా తెలియజేశారు. ఆకు నాణ్యత పట్టు గూళ్ల నాణ్యతను నిర్ణయిస్తుందని అన్నారు. సరిగ్గా నాణ్యత ఆకు అందించగలిగితేనే పురుగులు ఆరోగ్యంగా పెరిగి మంచి నాణ్యత గల గూళ్లు తయారవుతాయన్నారు. పట్టు షెడ్‌ను పరిశీలించిన అనంతరం రైతు రాజేశ్వర్‌ను ప్రశంసిస్తూ మరింత శ్రద్ధ తో సాగు చేయాలని సూచించారు. ఈ సందర్శనలో ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి సాదుల మౌనిక పాల్గొన్నారు. ఈ పరిశీలన రైతులకు ప్రోత్సాహాన్నిస్తూ, పట్టు పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుందని, అధికారులు పేర్కొన్నారు.

## దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- డాక్టర్ రాజా రమేష్



**నిర్మల్ రూరల్,జూలై 29(జనంసాక్షి):** దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. మంగళవారం సోన్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక కేంద్రంలో ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా ఔషధాలను ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు సురక్షితంగా ప్రసవం అయ్యేలా చూడాలన్నారు. ఓపి, ఐపీ సేవల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సోన్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కె.విజయ్ కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## గూడూరులో కార్డెన్ సర్జ్ ఆపరేషన్

- గూడూరు సీఐ సూర్యప్రకాష్





**మహబూబాబాద్ ప్రతినిధి,గూడూరు, జులై 29 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని లైన్ తండాలో సిఐ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ ఫోర్స్, టీఎస్ఎస్పి లతో కలిపి గూడూరు మండలంలోని లైన్ తండా గ్రామంలో మంగళవారం ఉదయం సిఏఎస్ఓ (కార్డన్,సర్జ్ ఆపరేషన్) నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐ సూర్య ప్రకాష్ మాట్లాడుతూలైన్ తండా గ్రామ ప్రజలకు గుడుంబా పై చైతన్యం కలిగించి అలాగే అలాగే యువత చెడు మార్గాలు నడవకుండా గంజాయి డ్రగ్స్కు అలవాటు పడకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని ఈ మధ్య కాలంలో ఎక్కువైనా సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని వివరించడం జరిగినదనిగుడుంబా తయారీకి ఉపయోగించే పటిక(ఆలమ్)300 కేజీలు(6 బస్తాలు)బెల్లం వాష్ 2000 లీటర్లు (అక్రమంగా ఉంచినవిగా గుర్తించి ధ్వంసం చేశారు)బెల్లం100 కేజీలు(2బస్తాలు)ఐ.డి. లిక్కర్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని20 ద్విచక్ర వాహనాలు 2 ఆటో రిక్షా వాహనాల పత్రాలను తనిఖీ చేసిన కేసుల్లో జరిమానా విధించడం జరిగినదని అన్నారు .ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి కొత్తగూడా ఎస్సై లవన్ కుమార్ ఏఎస్ఐ భానోత్ బిచ్చ నాయక్ భూక్యా వెంకట్ రామ్ నాయక్ కానిస్టేబుల్ అమృనాయక్ రమ అనిల్ పాల్గొన్నారు.

## మహిళా సాధికారత-అవగాహనతో స్వార్ధకత



**చిట్యాల జులై 29 (జనంసాక్షి):** ఉజ్వల భవితకు పునాది విద్యార్థి దశ ,ఈ సమయంలో సరైన మార్గంలో వెళ్లేలా చూస్తే బాగుంటుందని మహిళా సాధికారత ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ మిషిన్ కోఆర్డినేటర్ అనూష అన్నారు. ఈ మేరకు మంగళవారం చల్లగరిగ గ్రామంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశానుసారం చల్లగరిగ అంగన్వాడి సెంటర్, జెడ్ పి హెచ్ ఎస్ లో సూపర్వైజర్ జయప్రద ఆధ్వర్యంలో(ఉమెన్ హబ్) మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది అనూష, మమత మహిళలకు అవగాహన సదస్సును నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లల రక్షణ విద్య కోసం బేటి బచావో బేటి పడావో పథకం ప్రారంభించారు సేఫ్ టచ్- అన్ సేఫ్ టచ్, అక్రమ రవాణా, బాల్య వివాహ నిషేధ చట్టం, మొబైల్ వాడటం వల్ల జరిగే నష్టాల గురించి అదేవిధంగా ఆడపిల్లలపై లైంగిక వేధింపులు రోజురోజుకి ఎక్కువ అవుతున్నాయని సోషల్ మీడియా పట్ల జాగ్రత్త ఉండాలి .వాట్సప్, ఇన్స్టాగ్రామ్ లో ఫొటోస్ పెట్టడం వల్ల సైబర్ నేరగాళ్లు ఫోటో మార్ఫింగ్ చేస్తారని తెలిపారు.18 సంవత్సరాల లోపు పిల్లలు ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ నీ ఉపయోగిం చుకోవాలని, మహిళల హక్కులు, సేవలు అలాగే ఆడ మగ సమానమేనని బాల్య వివాహాలను అరికట్టాలని, లింగ వివక్షత చూప వద్దని, లింగ నిర్ధారణ చట్టం నేరమని ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకం ను ఉపయోగించుకోవాలన్నారు. మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181 ,వృద్ధులు14567 ,సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 నంబర్లను సద్వినియోగం చేసుకోవాలని పలు సలహాలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో డి హెచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ మమత, హై స్కూల్ టీచర్లు శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటింటా ఇలవేల్పు

- ఆనాడైనా ఈనాడైనా ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భానోత్ దేవేందర్



**కొత్తగూడ జులై 29(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ముస్మి గ్రామ పంచాయతీ కర్ణగండిలో 15 కుటుంబాల లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి పత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు బానోత్ దేవేందర్ అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు 5 లక్షల రూపాయలతో ఇంటిని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.గత పది ఏండ్ల పరిపాలనలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలు లేవు కాలయాపన చేసి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.ఆనాడైనా ఈనాడైనా గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే చెందుతుందని తెలిపారు.ఎలాంటి పైరవీలు లేకుండా అధికారుల ద్వారా లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు కల్పించినందుకు మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ తిరుమల, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం



**స్టేషన్ ఘన్పూర్, జులై 29 (జనంసాక్షి):** మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో గీతా కార్మికుడై న మోడం భాస్కర్ అనారోగ్యంతో ఇటీవల హాస్పి టల్లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిం ది.విషయం తెలుసుకున్న మృతుడి భార్య భావన తో 2007-08 విద్యా సంవత్సరం లో మల్లి కుదుర్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి న గ్రామానికిచెందిన తోటి క్లాస్మేట్స్ మంగళవారం రోజున భాస్కర్ భార్య అయినా భావనకు ఆమె తోటి చదువుకున్న క్లాస్మేట్స్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి చిన్ననాటి స్నేహితులుఅందరూ కలిసి మృతుడి భార్య అయినా మోడం భావనకు 13 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశా రు.ఈకార్యక్రమంలో భాస్కర్ కుటుంబ సభ్యులు, చిన్ననాటి మిత్రులు,తోటి స్నేహితులు, పాల్గొన్నా రు.

## ఎమ్జిఎన్ఆర్ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా దండు రమేష్ నియామకం



**మల్హర్,జులై 29(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల కేంద్రమైన తాడి చర్ల గ్రామానికి చెందిన దండు రమేష్ను తెలంగాణ రాష్ట్ర మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు ఒక ప్రకటన లో పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభవ్యవ హారల, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, జులై 29 (జనంసాక్షి):** చిల్పూర్ మండల కేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని శ్రీ స్వామి వారికి అష్టదళ పాద పద్మారా ధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కార్యని ర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలిసభ్యులు వేముల వెంకటేశ్వర్లు,గణగోని రమే శ్, గోలి రాశేఖర్, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్, మహేష్, కృష్ణ పాల్గొన్నారు.

## లయన్స్క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీల పంపిణీ



**పాలకుర్తి, జులై 29(జనంసాక్షి):** విద్యార్థులు రోజు వారి వివరాలు రాసేందుకు మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఉచితంగా డైరీలను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు మట్టిలో మాణిక్యాలన్నారు. పట్టణ ప్రాంత విద్యార్థులతో పోటీ పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, హెచ్ఎం శోభారాణి, కార్యదర్శి దేవ స్వామి కృపాకర్, చంద్రగిరి శ్రీనివాస్, శీలా చంద్రశేఖర్, డాక్టర్ బుచ్చిరెడ్డి, ఎర్రబెల్లి రాఘవరావు, బజ్జూరి వేణుగోపాల్, నంగునూరి రవీందర్, రాపాక రఘు, పబ్బ సంతోష్ తమ్మి రాంబాబు, అల్లాడి వెంకన్న, చిదురాల మహేందర్, జోడు యాకన్న, పన్నీరు సారంగపాణి, ఉదయ్,ఉన్నారు.

రసాయన ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి

## రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**మంగపేట జులై 29(జనంసాక్షి):** రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గిస్తూ భూసారాన్ని పరిరక్షిస్తూ భావితరాలకు ఆరోగ్యవంతమైన జీవనాన్ని అందించ డమే ముఖ్య ఉద్దేశమని వెలుగురేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ ఎన్జీవో సీఈవో రజిత అన్నారు. మంగళవారం మండలంలోని నిమ్మగూడెం, నర్సాయిగూడెం, కొత్తూరు మోట్లగూడెం గ్రామాల్లోని రైతులకు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన కల్పించడం కొరకు వ్యవసాయ శాఖ సహకారంతో వెలుగురేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ ఎన్జీవో ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్జీవో సంస్థ సీఈఓ రజిత మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ అధిక లాభాలు పొందవచ్చని వారన్నారు. అలాగే రైతులు క్రిమిసంహారక మందుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సేంద్రియ ఎరువుల వాడకాన్ని ఆచరించాలని వారన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తూ భూసారాన్ని పరిరక్షిస్తూ భావితరాలకు ఆరోగ్యవంతమైన జీవనాన్ని అందించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని అందులో భాగంగానే వివిధ గ్రామాలలో ఎంపిక చేసిన రైతులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు తెలిపారు.

## బిసి ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎండి జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి, జూలై 29 (జనంసాక్షి):** బీసీ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సింగరేణి సీఎండి బలరాం నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఏరియా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో బిసి ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సిలువేరు మురళీమోహన్ అధ్యక్షతన. సిఎండి జన్మ దిన సందర్భంగా హాస్పటల్లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . సీఎం డి సింగరేణి సంస్థ అభివృద్ధి గురించి ఆలోచించే వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా ఉద్యోగుల సంక్షే మానికి కోసం ఉద్యోగుల ఆరోగ్యం పైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ మల్టీ స్పెషా లిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. సిఎండికి చెట్లను పెంచడంలో ప్రత్యేకమైన శ్రద్ధ ఉంటుందని అది అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ కోరుట్ల నవీన్ , జాయింట్ సెక్రటరీలు డి. విద్యాసాగర్ , పాండాల మల్లేశ్ , ట్రెజరర్ రానాప్రతాప్, చంద్రగిరి శంకర్ , కస్తూరి సాయిప్ర సాద్, రాజేంద్రప్రసాద్ , దేవేందర్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర ఉత్తరా నక్షత్ర పర్వదిన మహోత్సవం



**ఏటూరు నాగారం జూలై 29(జనంసాక్షి):** మండల కేంద్రంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో 29 -7 -2025 మంగళవారం రోజున అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్ర (ఉత్తరా నక్షత్ర )పర్వదిన మహోత్సవం సందర్భంగా ఉదయం 8 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అర్చనలు అభిషేకాలు నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి తీర్థప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని మనవిశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంఏటూర్ నాగారం కమిటీ చైర్మన్ బొల్సాని గౌరీ శంకర్, వైస్ చైర్మన్ అల్లి శ్రీనివాస్,గురు స్వామి వంగరి గోపి,గురు స్వామి సమ్మయ్య ,గురు స్వామి కూనూరు రవి, బచ్చు సతీష్, మంచాల మోహన్, ముకుందం,పళ్ళ ఆదినారాయణ,నాగరాజు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై నిర్లక్ష్యం తగదు : డా. యమున



**మంగపేట జూలై 29(జనంసాక్షి):** మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ యమున ఆధ్వర్యంలో వంద రోజుల టీవీ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి లక్షణాలు ( వారం మించి దగ్గు, తెమడ, దమ్ము, జ్వరం) లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు తప్పక చేయించుకోవాలని వారు సూచించారు. మంగళవారం క్షయవ్యాధి లక్షణాలు కలిగిన 35 మందికి తెమడ పరీక్షలను నిర్వహించ జరిగిందని తెలిపారు. అలాగే చాతి ఎక్సరే నిమిత్తం 15 మందిని ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ యమున, హెల్త్ సూపర్వైజర్ పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- **వసతి గృహాల్లో ఇబ్బందులు పడుతున్నా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు**
- **ప్రభుత్వం స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం**
- **భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**



**గణపురం, జులై 29(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలు అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ జ్యోతిబాపూలే, మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ఆదర్శ పాఠశాల బీసీ బాలికల వసతిగృహం కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారు సందర్శించారు. మొదట గాంధీనగర్ జ్యోతిబాపూలే వసతి గృహం సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు మధ్యాహ్న భోజన నాణ్యతను తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సమస్య లడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బీసీ బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య భోజనం మెనూ వివరాల ను గండ్ర దంపతులు ఆరతీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని మధ్యాహ్న భోజనం సరిగా లేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మరుగుదొడ్లు పనిచేయకపోవడంతో ముఖ్యంగా 200 మందికి పైగా ఉన్న విద్యార్థి నులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించు కోవడంలేదని విమర్శించారు. పాఠశాల అభివృద్ధి పేరుతో ఒకే చోట రెండు శిలాఫలకాలు వేసిన స్థానిక ఎమ్మెల్యే కనీసం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణమన్నారు. బాలుర మరుగుదొడ్లకు కనీసం తలుపులు కూడా లేవని విద్యార్థిని విద్యార్థులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలోనే ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల పరిస్థితి ఇంత దారుణంగా ఉందన్నారు. గత వారం తమ పార్టీ నాయకులు మోడల్ పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల పరిస్థితి పై ఆరా తీశారని స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేసిన పట్టించుకోలేదని దీంతో తామే మోడల్ పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎంతో అధ్వానంగా ఉన్నాయని పేద విద్యార్థులకు కనీస వసతులు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రజా ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పాఠశాలల కాంప్లెక్స్ కు వచ్చే ప్రధాన రహదారి గుంతల మయమై నడవలేని స్థితిలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు పట్టించుకోలేదని అన్నారు. రోడ్డుకు శిలాఫలకం వేసి రెండేళ్లు కావస్తున్నా పనులు ప్రారంభించలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మోడల్ పాఠశాల మరుగుదొడ్లపై స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తామే మరమ్మతులు చేపడతామని గండ్ర దంపతులు అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను ఆస్పత్రి నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గణపురం ఆస్పత్రిని 24 గంటల వైద్యశాలగా అభివృద్ధి చేయాలని అదనంగా వైద్యులను సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పీ ఏసిఎస్ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్ గంజి జన్నయ్య కర్కపల్లి మాజీ సర్పంచి పెంచాల రవీందర్, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, కొండాపూర్ మాజీ సర్పంచ్ లు గంధం ఓధాకర్, రామంచ భద్రయ్య, ఆకుల తిరుపతి,శ్రీపెల్లి రామణాచారి, పాసికంటి రామకృష్ణ మంగ రాజు పాల్గొన్నారు.

## కోయగూడ గ్రామ పంచాయతీని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సెంట్రల్ టీం తనిఖీ




**ఏటూరునాగారం,జులై 29(జనంసాక్షి):** మండలం లోని కోయగూడ గ్రామపంచాయతీ నిఎస్ఎస్జీ - స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సెంట్రల్ టీం తనిఖీ చేయడం జరిగినది. ఈ తనిఖీలో భాగంగా గవర్నమెంట్ ఇన్స్టిట్యూషన్స్ కు సంబంధించి చూడడం జరిగినది. ఇందులో అన్ని ఇన్స్టిట్యూషన్లలో తనిఖీ చేయడమైనది.స్కూల్స్ టాయిలెట్స్ నిర్వహణ ఏ విధంగా ఉంది, ఇంకుడు గుంతల నిర్మాణం పిల్లలు సంబంధించి చేతుల హ్యాండ్ వాష్కి సంబంధించి శుభ్రత పరిశుభ్రత గురించి శానిటేషన్కు సంబంధించి చూడడం జరిగినది. అలాగే అంగన్వాడీ సెంటర్స్ను టాయిలెట్ నిర్వాహణ శుభ్రత పరిశుభ్రత ఆహారం పరిస్థితులు తనిఖీ చేయడమైనది, టెంపుల్స్ సంబంధించి కూడా చూడడమైనది. హాస్పిటల్స్ మరియు హెల్త్ సెంటర్,సబ్ సెంటర్స్ని తనిఖీ చేయడమైనది.గ్రామ పంచాయతీకి సంబంధించిగ్రామంలో ముఖ్యంగా శుభ్రత పరిశుభ్రత అంశంపై పొడి చెత్త తడి చెత్త సేకరులకు సంబంధించిన ట్రాక్టర్ ఏ విధంగా సేకరిస్తున్నారు అనే సమాచారాన్ని గ్రామంలో ప్రజలను అడిగి సమాచారాన్ని సేకరించడమైనది. సిగ్రీ గేషన్ షెడ్డు కి సంబంధించి తనిఖీ చేయడమైనది, డ్రాయిన్ ఎందుకు సంబంధించి కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణం తనిఖీ చేయడం జరిగినది. 20 కుటుంబాలు, ఇండ్లకు సంబంధించి స్వచ్ఛభారత్ కార్యక్రమాలు భాగంగా మరుగుదొడ్ల ఐహెచ్హెచ్ఎల్ నిర్వహణ ఈ విధంగా ఉన్నది వారిని వివరాలు సేకరించడమైనది. ఐహెచ్హెచ్ఎల్ నిర్వహణ ఏ విధంగా ఉంది చూడటమైనది, ఇంకుడు గుంతలకి సంబంధించి చూడడమైనది, కిచెన్ గార్డుకి గార్డెన్కి సంబంధించి చూడడమైనది. పై విషయాలు కుటుంబాలను అడిగి ఏ విధంగా నిర్వహిస్తున్నారు అనే విషయాన్ని అడిగి తెలుసుకోవడమైనది.గ్రామ పంచాయతీ రిజిస్టర్ను తనిఖీ చేయడమైనది. షెగ్రీగేషన్ షెడ్డు సంబంధించి, తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాన్ని చూడడమైనది, కంపోస్టు ఎలా తయారు చేస్తున్నారు అనేది తనిఖీ చేయడమైనది.ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు ఏ విధంగా వేరు చేస్తున్నారని చూడడమైనదివర్మి కంపోస్టు నిర్వహణ ఏ విధంగా జరుగుతున్నది దీనివల్ల ఆదాయము ఎంత వచ్చింది అనే విషయంపై గ్రామపంచాయతీ రికార్డ్స్ మరియు పారిశుధ్య పనులు చూడడమైనది. ఈ తనిఖీకి సంబంధించి సెంట్రల్ టీం హాజరైన అధికారులు రాజు ఆర్ఐ, రేవంత్ ఆర్ఐ, ఎస్బీఎం డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ మైమునిషా, షర్ఫునిషా ఐఇసి, ఎంపీఓ కుమార్, ఏపీవో చరణ్ రాజు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిపి కారోబార్ రాజు గ్రామపంచాయతీ సిబ్బంది తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ములుగు జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయండి

- **సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్**



**ములుగు ప్రతినిధి,జులై 29(జనంసాక్షి):** సిపిఐ పార్టీ మల్లంపల్లి మండల మహాసభ జక్కుల అయిలయ్య అధ్యక్షతన మల్లంపల్లి లో నిర్వహించిడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా సహయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, పేద, బుడుగు, బలహీన వర్గాల, అభ్యున్నతికి కృషి చేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. అందుకే ములుగు జిల్లా కేంద్రంలో ఆగస్టు 5వ తేదీన జరిగే సిపిఐ జిల్లా మహాసభలను అన్నివర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరౌతున్నందున అన్నిరంగాల కార్మికులు, కర్షకులు, విధ్యార్థులు, స్కీం వర్కర్స్, పోడు సాగుధారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కార్యదర్శిగా జక్కుల అయిలయ్య, సహయ కార్యదర్శి గా మాతంగి శ్యాంసుందర్ సభ్యులు గా మరొక నలుగురితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న వారు జక్కుల అయిలయ్య, మాతంగి శ్యాంసుందర్ ధయ్యాల రవి, రాస ఓదెలు, కొమురక్క, కొత్తూరు సారంగం, బండారి సుధాకర్, మాధరి వీరాస్వామి, దాసరి రాజు, వరణం రామన్న, అంఖం పద్మ, బండి సరోజన,పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలి

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వసతి గృహాలను పర్యవేక్షించాలి
- వనమహోత్సవం లో పాల్గొని మొక్కలను విరివిగా నాటింప చేయాలి
- అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ ప్రతినిధి, జూలై29(జనంసాక్షి):** మంగళవారం అదనపు కలెక్టర్ దేవరుప్పుల మండలంలో పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలను తనిఖీ చేసి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా కేజీబీవీ స్కూల్ని సందర్శించి వంటశాలను సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు. ఫుడ్ కమిటీ విద్యార్థినిలతో మాట్లాడారు. మెనూ పాటిస్తున్నారా, భోజనం నాణ్యతగా ఉన్నదా, విద్యార్థినిలు అందరూ హాజరవు తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లలో సిబ్బంది హాజరును పరిశీలించారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. విద్యా ర్థినిల గదులను పరిశీలిస్తూ సమస్యలను గ్రహించి అదనపు గదుల నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామన్నారు. భవనాన్ని పరిశీలిస్తూ ...ఇంజనీరింగ్ అధికారులను మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రిజిస్టర్లను పరిశీలిస్తూ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఓపి నమోదు పై దృష్టి పెట్టాలన్నారు. వార్డులను పరిశీలిస్తూ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.స్టోర్ రూమ్ను పరిశీలించి మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన పరచాలన్నారు. చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అధికారుల తో వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఉద్యాన శాఖ అధికారి బి. శ్రీధర్ రావు, కెజిబివి ప్రత్యేక అధికారి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గౌసియా బేగం, ఎంపీడిఓ, పి.హెచ్.సి డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి



**ములుగు బ్యూరో,జూలై29(జనంసాక్షి):** ములుగు జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్,సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి,వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు.ముఖ్యంగా కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతికేసులోను తప్పనిసరిగా సాక్షులకు, ముద్దాయిలకు సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు.పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు .యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యా య,డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్,సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్,సిఐ వెంకటాపురం రమేష్, సిఐ పస్రా దయాకర్,ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు,ఎస్ఐ వెంకటాపూర్ చల్ల రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి,ఎస్ఐ ఏటూరునాగారం ఎస్ఐ మంగపేట సురేష్,ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్,ఎస్ఐ వాజేడు జక్కుల సతీష్ , ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్,ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, ప్రొబేషనరీ ఎస్ఐ లు ఐటీ కోర్ టీం, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

## కొప్పూర్ గ్రామంలో ఘనంగా నాగపంచమి వేడుకలు



**భీమదేవరపల్లి:జూలై29(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం వద్ద నాగపంచమి వేడుకలు మంగళవారం అంగరంగవైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు కుటుంబ సమేతంగా పుట్ట దగ్గరకి వెళ్లి పసుపు,కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో మహిళలునాగదేవత పూజలు చేశారు.అదేవిధంగా పుట్టలో పాలు పోసి గుడ్డు,బెల్లం పానకం సమర్పించారు.నమ్మినవారికి కొంగు బంగారమవునని ప్రగాఢ నమ్మకం నాగమ్మ తల్లి అంటూ ఇంటిల్లి పాదిని చల్లగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు.పాడిపంటలు సమృద్ధిగా పండేలా ప్రజలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేకంగా పూజలు చేశారు. గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హేమాచలుడి హుండీ ఆదాయం రూ.9.18 లక్షలు



**మంగపేట జూలై29(జనంసాక్షి):** మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ఏర్పాటు చేసిన స్వామివారి హుండీల లెక్కింపు మంగళవారం చేపట్టారు. 2025 మే 20 నుండి జూలై28 వరకు మొత్తం 68 రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 9 హుండీలో భక్తులు వేసిన కానుకల ద్వారా రూ. 9,18,310 లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు అలాగే వివిధ దేశాలకు చెందిన ఆరు దేశాల నుండి కరెన్సీ నోట్లు ( అమెరికన్, బెహరాన్, కెనడా, కథార్, (ఫ్రాన్స్) వచ్చినట్లు ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా దేవాదాయ ధర్మాదాయ పరకాల డివిజన్ పరిశీలకులు నందనం కవిత హాజరయ్యారు. ఈ హుండీ లెక్కింపును శ్రీవారి సేవ బృందం సభ్యులు లెక్కించారు. కార్యక్రమంలో ఆలయం కార్యనిర్వాహ ణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖ ర్ శర్మ, అర్చకులు ఏడునూతుల ఈశ్వరచంద్ర రామానుజన్ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ,ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనారాయణ అజయ్, పుల్లయ్య పాల్గొన్నారు.

## నాగోబాను దర్శించుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

- ఎస్పీని సన్మానించిన ఆలయ ధర్మకర్తలు



**ఆదిలాబాద్ ప్రతినిది(జనంసాక్షి):** నాగుల పంచమి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని సుప్రసిద్ధ ఆదివాసి దైవ క్షేత్రం నాగోబా ఆలయాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించారు. పర్వదినం పురస్కరించుకొని భక్తుల రాక ఎక్కువగా ఉన్న గర్జన జిల్లా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయ ధర్మకర్తలు కమిటీ సభ్యులు ఆదివాసి పద్ధతిలో జిల్లా ఎస్పీకి ఆహ్వానం పలికారు. ఎస్పీ మరియు ఉట్నూరు ఎఎస్పీ నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ ఈ కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎస్పీకి ఉట్నూరు ఏఎస్పీకి శాలువాతో సత్కరించారు.బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులతో జిల్లా ఎస్పీ జాతర లో తిరిగి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బందోబస్తు ప్రజలు పూర్తిగా భక్తులు వెళ్లిపోయేంతవరకు ఉంటుందని ఎలాంటి సహాయంకైనా డయిల్ 100 కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమం లో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్, ఉట్నూర్ సీఐఎం ప్రభాకర్, ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న, ఎస్ఐ మనోహర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో వైద్య సేవలు మెరుగుపరచండి

- కమిషనర్కు ఎమ్మెల్యే వినతి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జూలై 29 (జనంసాక్షి):** ఫైల్ నెంబర్1సిర్పూర్ నియోజకవర్గం లో వైద్య సేవలు మెరుగుపరచాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ను ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు కోరారు. మంగళవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 30 పడకల సామాజిక ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఇక్కడ అందుతున్న వైద్యశాల గురించి కమిషనర్ ఆరో తీశారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ కాగజ్ నగర్ పట్టణంలో 100 పడకల హాస్పిటల్ మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే టెండర్లు పూర్తి చేసి హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇందుకుగాను కాగజ్ నగర్సిర్పూర్ ప్రధాన రహదారిపై గల మూతపడిన రోడ్లు బోవనాల శాఖ అతిథి గృహాన్ని కేటాయించాలని కమిషనర్ను కోరారు. అలాగే బెజ్జూర్ మండలంలోని 30 పడకల ఆసుపత్రి మంజూరి అయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదాన్ని పేర్కొన్నారు. అంతకుముందు పట్టణంలోని కార్మికుల ఏరియాస్పత్రిని కమిషనర్ అజయ్ కుమార్ సందర్శించారు. అక్కడ కార్మికులకు ఎలాంటి వైద్య సేవలు అందడం లేదని, డాక్టర్ లేరని అలాగే ఆపరేషన్ థియేటర్లలో యంత్రాలు లేవని సిబ్బంది తెలిపారు. అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగులకు గత కొన్ని నెలలుగా సంబంధిత కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో డాక్టర్అజయ్ కుమార్ వెంట డిఎంహెచ్ఓ సీతారాం, సివిల్ హాస్పిటల్ సూపర్నెంట్ కేశవరావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**బోథ్, జూలై 29(జనంసాక్షి):** బోథ్ మండలం కనుగుట్ట గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మునిగేలా ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా భీమ ఈశ్వర్, కుమ్మరి గంగయ్య,నారాయణ,సురేందర్, ఎర్రన్న, నరసయ్య,తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపుల ఐక్యత అభివృద్ధికి తమ వంతు శాయశక్తుల కృషి చేస్తామన్నారు .కార్యక్రమంలో మున్నూరుకాపు సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే నేషనల్ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయురాలు కుండె చైతన్య

- అభినందించిన తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు



**చెన్నారావుపేట, జూలై 29 (జనంసాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కుండె చైతన్య మహాత్మా జ్యోతిబాపూలే నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మంగళవారం తెలిపారు. చైతన్య ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లక్ష్మీపురంలోని ఎంపీపీఎస్ లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. చైతన్య పనిచేసే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవడం, ఐదో తరగతిలో గురుకులంలో సీట్లు వచ్చేలా విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించడం ప్రభుత్వ పాఠశా లల్లో కల్పించే సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు ఆమె చేస్తున్న సామాజిక సేవలను గుర్తిస్తూ చైతన్యకు మహాత్మా జ్యోతి బాపూలే నేషనల్ అవార్డు అందజేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. కాగా ఆగస్టు 30న హైదరాబాద్ లో జరిగే సమావేశంలో చైతన్యకు అవార్డు ప్రదానం చేయను న్నట్లు ఆయన పేర్కొన్నారు. చైతన్య జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడ ంతో తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## కర్ణాకర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, జూలై 29(జనంసాక్షి):** పాలకుర్తి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కడుదుల కరుణాకర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించ గా, మంగళవారం వారి దశదిన కర్మకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,మనో ధైర్యాన్ని కల్పించారు, ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, ఎఫ్ ఎస్ సి ఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మాచర్ల ఎల్లయ్య, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, యూత్, సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

## కాళేశ్వరంలో కాల సర్ప పూజలు



**కాళేశ్వరం , జూలై 29(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నాగ పంచమి సందర్భంగా భక్తులు కాలసర్ప పూజలు నిర్వహించారు. కాల సర్ప దోషం అనేది జాతకంలో అన్ని గ్రహాలు రాహు, కేతువుల మధ్యలో ఉన్నప్పు డు ఏర్పడే దోషం. దీనివల్ల ఆరోగ్య సమస్యలు, ఉద్యోగ అడ్డంకులు, వివాహ ఆలస్యాలు మొదలైనవి కలగవచ్చు.ఈ దోష నివారణకు కాల సర్ప పూజ చేయడం అనేది శాస్త్రోక్తంగా ఉంది. కాళేశ్వరం ఆలయంలో ఈ పూజలను అర్చకులు ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఉదయం 6 గంటల నుండి కాళేశ్వరం ఆలయంలో కాలసర్ప పూజల కోసం భక్తులు బారులు తీరారు. శ్రావణ మాసం సందర్భంగా భక్తులు గర్భగుడిలో అభిషేకాలు, పార్వతి దేవి ఆలయ ంలో కుంకుమ పూజలు, నవగ్రహాల వద్ద నవగ్రహ పూజలు నిర్వహించారు.

## నాగపుట్ట దేవాలయానికి పోటెత్తిన భక్తులు



**నెరడిగొండజూలై29(జనంసాక్షి):** మండలంలోని బోథ్ ఎక్స్ రోడ్డు 44వ నంబర్ జాతీయ రహదారి పక్కన ప్రకృతి సిద్ధంగా వెలసిన పురాతనమైన నాగపుట్ట వద్ద మంగళవారం నాగపంచమి నాడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోపాటు నాయకులు పలువురు భక్తులు పురాతన పుట్టలో పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు.పలువురు భక్తులు దర్శనానికి పోటెత్తారు.

# రైతులకు సమస్య రాకుండా యూరియా సరఫరా చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, జూలై 29 (జనంసాక్షి):** మంగళవారం ఐడిఓసీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి యూరియా లభ్యతపై వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు. కొన్ని చోట్ల పట్టాదారు పాసు పుస్తకం ఉన్నప్పటికి రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నారని అలా కాకుండా పట్టా పుస్తకం లేని రైతులకు ఆధార్ కార్డు ప్రామాణి కంగా తీసుకుని రైతులకు యూరియా ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేసి, పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే నడపలేని సీఈవోలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కావాలని కొందరు దళారులు రైతులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిట్యాల మండలంలో యూరి యా కొరత ఉంది, ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేశారా లేదా కో అపరేటివ్ వ్యవస్థ వల్ల రైతులకు ఇబ్బంది రానీయొద్దని సహకార అధికారికి సూచించారు. చిట్యాల రైతులు మొగుల్లపల్లి వెళ్తున్నారు అందువల్ల వారికి సమస్యలు వస్తున్నాయని, చిట్యా లలో యూరియా విక్రయాలు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు నష్టం చేసే వ్యక్తులను ఉపేక్షించబోమని తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, మార్క్ ఫెడ్ అధికారి శ్యామ్, సహకార సంఘాల సీఈఓలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న గుర్తింపు కార్మిక సంఘం నాయకులు



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు మంగళవారం రోజున ఎస్ఆర్పీ3 గనిలోని అన్ని డిపార్ట్మెంట్ల కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా మాట్లాడుతూ హాలర్ ఆపరేటర్లు,కోల్ కట్టర్స్,పంప్ ఆపరేటర్లు, లైన్మెన్లు,టింబర్ మెన్కు సంబంధించిన రెస్ట్ హాల్స్ అన్ని వర్షం కారణంగా కురుస్తున్నాయని కాబట్టి వెంటనే మరమ్మత్తులు చేసి కొత్త సీట్లను ఏర్పాటు చేయాలన్నారు.గనిలో ట్రాక్ లైన్లు సరిగా లేకపోవడం వల్ల ప్రతిరోజు టబ్బులు పడిపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని దీనివల్ల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందన్నారు.కాబట్టి వెంటనే ట్రాక్ లైనులను మరమ్మత్తులు చేయాల న్నారు.వివిధ పనులకు సంబంధించిన మెటీరియల్స్ సైడ్ చెక్కలు తుంటలుడాగ్ నెయిల్స్,రోల్,స్మాల్ మెన్ క్లిప్ స్,లైనర్స్ వెంటనే సరిపడా తెప్పించా లన్నారు.పాత టబ్బులను తీసేసి వాటి స్థానంలో కొత్త టబ్బులను తీసుకురావాలన్నారు .క్యాంటీ న్లో నాణ్యమైన అల్పాహారాన్ని అందించాలని కోరారు మహిళా కార్మికుల కోసం ప్రత్యేకమైన వాష్ రూమ్లు ఏర్పాటు చేయాలన్నారు .బ్యాక్ హెడ్ పై వెంటనే గోడలను నిర్మించాలని గోడ లేకపోవడం వలన పాములు వస్తున్నాయ న్నారు.ఆఫీసులో కంప్యూటర్లు,ప్రింటర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.కార్మికులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నీ గని మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిం దని వారు సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించుటకు చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య,జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చ య్య, ప్రసాద్ రెడ్డి, ఏరియా కార్యదర్శి మూడ సుధాకర్,కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్,ఫిట్ కార్యదర్శులు మురళీ చౌదరి,దాడి రాజయ్య,గునిగంటి నరసింగారావు, నాయకులు తౌటం మల్లేష్ ,అంబాల రవి,కాసిపేట విక్కి, బట్టారి శ్రీకాంత్,ఆడేపు సురేష్,పాల్గొన్నారు.

# ఈవిద్యా సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- అన్ని పాఠశాలల్లో వసతులు,సౌకర్యాలు కల్పిస్తున్నాం
- జెడ్పిహెచ్ఎస్ స్కూల్ తనిఖీ
- విద్యార్థులకు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరీక్షించిన.....జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
- విద్యార్థులు ఉత్సాహంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం





**ములుగు,వెంకటాపూర్,జూలై29(జనంసాక్షి):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని,జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట జెడ్పిహెచ్ఎస్ స్కూల్ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ 9వ,10 వ తరగతి విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్లను పరిశీలించి,విద్యార్థులకు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు.విద్యార్థులు ఉత్సాహంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చేశారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగపడిన సదుపాయాలు,నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ,విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవ చూపాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో మధ్యాహ్నం భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించాలని తెలిపారు.విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.తరుచూ బడికి గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గుర్తిస్తూ,క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పాలంపేట లోని రామప్ప రిజర్వా యర్ తుమ్ ను పరిశీలించి వివరాలను అధికారులతో కలెక్టర్ అడిగి తెలుసుకొ న్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రాజి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో క్రమశిక్షణతో కూడిన విద్య

ఆసుపత్రి లోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మండల కేంద్రంలోని నర్మద ఫర్టిలైజర్ దుకాణాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి లతో కలిసి సందర్శించి స్టాకు నిల్వలు, రిజిస్టర్లు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా ఎరువులు, విత్తనాలు, యూరియా సమృద్ధిగా ఉన్నాయని, రైతులకు విక్రయించే వాటి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయడంతో పాటు తప్పనిసరిగా రసీదు జారీ చేయాలని, దుకాణం ఎదుట ధరల పట్టిక, స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, నకిలీ, నిషేధిత అంశాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పద్దనపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, భవిత కేంద్రం, సబ్బెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, హాజరు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యా బోధన అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వణ అధికారి గణపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటి సంరక్షించాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భవన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూతనందించి అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు నానో యూరియా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం శైలజ, ఏఈఓ లు సుకుమార్, మహి పవన్, పిఏసిఎస్ సీఈఓ శంకరయ్య, రమేష్, రైతులు ఐలయ్య, రజినీకర్, సురేష్ తదితరులు ఉన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం

డాక్టర్ మల్లిఖార్జున రావు వివరిస్తూ...జిల్లాలో 30 స్కానింగ్ సెంటర్ లు పనిచేస్తున్నాయన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, బోర్డ్ ప్రదర్శించక పోయినా, వాటిపై స్కానింగ్ ధర లు పేర్కొనక పోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. అంతేగాక స్కానింగ్ సెంటర్ లో మొదటి సారి తప్పు చేస్తే 10వేల జరిమానా తో పాటు 1సంవత్సరం జైలు శిక్ష, రెండవసారి తప్పు చేస్తే 50 వేలు జరిమానా 3 సంవత్సరం లు జైలు శిక్ష, మూడవసారి తప్పు చేస్తే 2లక్షలు జరిమానా తో పాటు 5సంవత్సరం లు జైలు శిక్ష ఉంటుందని తెలియజేసామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్ లపై పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ అధికారులు నిఘా పెంచాలన్నారు. ప్రధానంగా పాలకుర్తి వంటి మారుమూల ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలన్నారు. ఆయుర్వేదిక్ మందులు విక్రయాలలో వైద్యులు ఉండాలని, అనుమతి పొందాలన్నారు. గైనకాల జిస్ట్, రేడియాలజిస్ట్ వైద్యులు స్కానింగ్ సెంటర్ లలో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికి ఒక రిపోర్ట్ ఫామ్-ఎఫ్ ద్వారా ప్రతి నెల 5వ తేదీన అందజేయాలన్నారు. స్కానింగ్ వివరాల నివేదికలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎం సి హెచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్, టిబి ప్రాజెక్టు ఆఫీసర్ కమలహాసన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ స్వర్ణకుమారి, ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ వార్షికోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**

**నిర్మల్ రూరల్, జూలై 29(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా మామడ మండలం కోరిటికల్ గ్రామంలోనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 4వ వార్షికోత్సవంలో మంగళవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,విడిసి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించి,శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్,బాపురెడ్డి, రాజారెడ్డి,చిన్నారెడ్డి, లింగారెడ్డి,గోవర్ధన్ రెడ్డి, గంగాధర్,రమణ తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్

**చెన్నారావుపేట, జూలై 29 (జనం సాక్షి):** దొంగతనం చేసిన కేసులో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి మంగళవారం తెలిపారు. మహారాష్ట్రకు చెందిన బాల ధనిరామ్ బానోతు గత ఎడాది తపనగడ్డ తండా గ్రామంలో బాధావతు సునీత ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. రెండు జతల బంగారు కమ్మలు, 20 గ్రాముల వెండి పట్టీలను అపహరించుకుపోయాడని తెలిపారు. అప్పటినుండి దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని జల్లి గ్రామంలోని క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడన్నారు. వెంటనే అనుమానం వచ్చి అతన్ని పట్టుకొని విచారించగా తోపనగడ్డ తండాలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వెంటనే అతన్ని అరెస్టు చేసి సోమవారం రాత్రి రిమాండ్ పంపినట్లు ఆయన తెలిపారు.

# ఉపాధ్యాయుల వల్ల విద్యార్థులు అద్భుతాలు సాధిస్తారు

లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని కృషి, పట్టుదలతో చదవాలని అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను భవిష్యత్తు లో ఏమి అవుతారని అడుగగా లాయర్, ఐఐటీ ఇంజినీర్, డాక్టర్, ఉపాధ్యాయులు, లెక్కల ప్రొఫెసర్ అవుతామని చెప్పగా అభినందించారు. ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. ఉపాధ్యాయులు వల్ల ఏ పదవినైనా సాదించగలమని అలాంటి ఉపాధ్యాయుల వల్లనే నేను కలెక్టర్ కాగలిగానని తెలిపారు. భౌతికశాస్త్రంలో న్యూటన్ గమన నియమాలపై అక్షయ ప్రదర్శించిన దశావతారం మాదిరిగానే సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, వారిలోని పౌష్టిక మేధస్సును పదిలపరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం కను బొమ్మలతో మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాల 8 వ తరగతి విద్యార్థులు చేసిన కోడింగ్ వీక్షించారు. ఈ టెక్నిక్ ద్వారా మాటలు, పాటలు లేదా సంకేత భాషల అవసరం లేకుండా కేవలం కనుబొమ్మల కదలికలతో ఒకరు రాసిన వాక్యాన్ని మరో విద్యార్థి కనుబొమల ద్వారా గ్రహించి ఖచ్చితంగా చెప్పగలగడం పట్ల అభినందించారు. అనంతరం భౌతిక శాస్త్రంలో న్యూటన్ నియమాలను అవధానం చేసిన విద్యార్థిని అక్షయ కు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రశంసా పత్రాన్ని, మెడల్ ను అందచేశారు.

ఈ కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ సిద్ధం అరుణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఇటీవల తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలకు కాళేశ్వరం నుండి ఎంపికైన ముగ్గురు విద్యార్థులను , వారి కోచింగ్ కీర్తి శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, తహసీల్దార్ రామారావు, ఎంఈఓ ప్రకాష్ బాబు ఉపాధ్యాయులు మడక మధు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో కలెక్టర్ పర్యటన



**కాళేశ్వరం, జూలై 29 (జనం సాక్షి) :** ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను దహనం చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణ తో పాటు ఉత్తమమైన ఎరువుగా వినియోగించుకోవచ్చని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వ్యర్థాల దహన వాటికను పరిశీలించి దహన ప్రక్రియ, నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సరస్వతి ఘాట్ వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచే దిశగా ఈ చర్యలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. పోలీసు శాఖ నిరంతరం గోదావరి వద్దకు వచ్చే భక్తులపై నిఘా ఉంచాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే స్పందించాలని సూచించారు. గోదావరి నీటి మట్టం ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తే తీర ప్రాంత ప్రజలకు తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు వంటి అత్యవసర వనరులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో స్థానిక రెవెన్యూ అధికారులను లేదా కంట్రోల్ రూమ్ 90306 32608 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. పిండ ప్రదానం చేయు భవనాన్ని అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఈఓ మహేష్ పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవం

- **పాల్గొన్న తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి**



**తొర్రూరు, జూలై 29 ( జనం సాక్షి) :** తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ హనుమాండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ను పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని ప్రకటించిన తిరుపతిరెడ్డి. వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్, దేవరకొండ శ్రీనివాస్, జాటోతు బాలు నాయక్, చిట్టి మల్ల మహేష్, పెద్ది ప్రవీణ్ గౌడ్,బిజ్జల ప్రసాద్, ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ అన్వేష్ గౌడ్, ఎద్దు మహేష్,చర్లపాలెం గ్రామస్తులు ధర్మారపు నాగయ్య , మాజీ ఎంపీటీసీ కిరణ్, ధర్మారపు శ్రీను, ధర్మారపు చిన్న వెంకయ్య, సాయిలు, ప్రశాంత్, రాజు, మహేందర్ పాల్గొన్నారు.